
TIMES OF VARTHA (24-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/24/2024 6:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ మంగళవారం, 24 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 140 పేజీలు 07 వెల : 6/-

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు..

# 22 మంది మృతి

**జెరూసలెం:** గాజాపై శనివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సాగించిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. ముువాసీ ఏరియాలో ఇజ్రాయెల్ ప్రకటించిన మానవతా జోన్‌లోని శరణార్థి శిబిరంపై సోమవారం జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు సహాయం అందిస్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మృతి చెందారని నాసర్ ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి. ముువాసీలో కారుపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపోయారు. వేరే దాడిలో ఒకరు చనిపోయారు. డెయిర్ అల్ బలా నగరంలో శరణార్థుల శిబిరంగా మారిన స్కూలుపై వైమానికదాడి వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అల్ అక్సా మార్టైర్స్ ఆస్పత్రి వెల్లడించింది. ప్రజల్లో కలిసి ఉంటున్న ఉగ్రవాదులపై నే తాము దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయాక మానవతా జోన్‌లో హమాస్ మిలిటెంట్‌ను టార్గెట్ చేసి దాడి చేసినట్టు పేర్కొంది.

## ఏడాదిన్నరలో

# పది లక్షల ఉద్యోగాలు

- వీరిలో అత్యధిక మంది మహిళలే
- ఢిల్లీ రోజ్‌గార్ మేళాలో 71 వేల మందికి నియామక పత్రాలు

### ఇదో రికార్డు : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** కేంద్రంలోని ఎన్‌డీయే ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇదో రికార్డు అని.. ఇంతవరకు ఏ సర్కారూ ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాల్లేవని చెప్పారు. సోమవారమిక్కడ 'రోజ్‌గార్ మేళా'కు ఆయన వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 71 వేల మందికిపైగా నియామక పత్రాలు అందజేశారు. తన ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలన్నీ యువత కేంద్రకంగానే ఉన్నాయని ప్రధాని చెప్పారు. రోజ్‌గార్ మేళాలతో వారికి సాధికారత లభిస్తోందని.. వారి సామర్థ్యం వెలికివస్తోందన్నారు. 'పది లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారిలో అత్యధికులు మహిళలే. అతివలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు మా ప్రభుత్వం కృషిచేస్తోంది. 26 వారాలు మాతృత్వ సెలవులివ్వాలన్న నిర్ణయం వారి కెరీర్లకు ఎంతో ఉపకరిస్తోంది. ప్రధాని ఆవాస్ యోజన కింద నిర్మించే ఇళ్లకు వారే యజమానులు. దేశంలో వారి నేతృత్వంలోనే అభివృద్ధి సాగుతోంది. మన యువత శక్తి సామర్థ్యాలను గరిష్ఠంగా వినియోగించు కోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. వారి కోసమే పలు పథకాలు తెచ్చాం. స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, అంతరిక్ష, రక్షణ రంగాల్లో సంస్కరణలు ఈ కోవలోవే. యువత అభివృద్ధికి జాతీయ విద్యావిధానం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా మాతృభాషల ఉపయోగానికి పెద్దపీట వేస్తోంది' అని వివరించారు. సోమవారం మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతిఅని.. దేశ పురోగతికి గ్రామీణ భారతం అభివృద్ధి అని ఆయన గట్టిగా చెప్పేవారని.. దానినే తన ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నామని.. స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆరంభంలో చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడం తమ అదృష్టమన్నారు. కఠోర శ్రమ, సామర్థ్యం, యువత నాయకత్వంపై దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తామని తెలిపారు. భారత్ ఇప్పుడు ఐదో పెద్ద ఎకానమీగా ఉందని.. వివిధ రంగాల్లో పరివర్తన దిశగా కదులుతోందని చెప్పారు.

కేథలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలకు హాజరు

భారతీయ కేథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ (సీబీసీఐ) సోమవారం ఢిల్లీలోని తమ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మోదీ పాల్గొన్నారు. భారతీయ కేథలిక్ చర్చి హెడ్‌క్వార్టర్స్ ఇది. ఇక్కడి వేడకల్లో దేశ ప్రధాని పాల్గొనడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా మోదీ ప్రసం గించారు. ప్రేమ, సామరస్యం,

మిగతా 7లో..



## మాజీ ప్రధాని పీవీకి సీఎం ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సోమవారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశానికి పీవీ చేసిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. కాగా వరంగల్ జిల్లాకు చెందిన పీవీ ఈ దేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా సేవలు అందించారు. ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం కాపాడారని తెలిపారు.

### భూసంస్కరణలకు ఆద్యుడు : మల్లు భట్టి విక్రమార్క

మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు భూసంస్కరణలకు ఆద్యులని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పీవీ వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి

మిగతా 7లో..

# విచారణకు రండి..

### ఉదయం 11 గంటలకు రావాలని అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసు

### సీఎంను కలిసే అంశంపై దిల్ రాజు వచ్చాక నిర్ణయం : నిర్మాత నాగవంశీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మధ్యంతర బెయిల్‌పై ఉన్న నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై మరింత లోతైన దర్యాప్తు చేసేందుకు మంగళవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆ నోటీసులో పేర్కొన్నారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మంది మీద కేసులు నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చేర్చారు. అయన్ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండు విధించింది. అల్లు అర్జున్ దీనిపై హైకోర్టును ఆశ్రయించగా రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం.. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అల్లు అర్జునేనని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. అదే రోజు సాయంత్రం అల్లు అర్జున్ పత్రికా సమావేశం నిర్వహించి, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పిన విషయం విదితమే. అసలు రేవతి మరణం గురించి తనకు మర్నాటిదాకా తెలియదని.. ఆరోజు రాత్రి థియేటర్‌లో పోలీసులు తనవద్దకు రాలేదని బన్నీ చెప్పగా.. థియేటర్ నుంచి ఆరోజు రాత్రి ఆయన్ను తాము దగ్గరుండి బయటకు తీసుకువస్తున్న దృశ్యాలను పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. అల్లు అర్జున్‌ను పోలీసులు విచారణకు పిలవడం గమనార్హం. జరిగిన దుర్ఘటన గురించి మర్నాడు ఉదయం వరకూ తనకు తెలియదని అల్లు అర్జున్ చెప్పిన నేపథ్యంలో.. ఆయన్ను ఎంతసేపు విచారిస్తారు? ఏయేప్రశ్నలు అడిగే అవకాశం ఉందనే అంశం ఆసక్తికరంగా మారింది. కాగా.. ఈ కేసు విషయమై పోలీసులు అల్లు అర్జున్‌ను మంగళవారం ఒక్కరోజే కాక.. రోజూ విచారణకు పిలిచే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల సమాచారం.




## అల్లు అర్జున్‌పై

# మాకు ఎలాంటి కక్ష లేదు

- అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి నాకు పాత మిత్రుడే
- అల్లుఅర్జున్ విషయంలో చట్ట ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకున్నారు
- టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్ రావడంపై టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చిన విషయం తనకు తెలియదని టిపిసిసి చీఫ్ పేర్కొన్నారు. ఆయన ఇక్కడి నుంచి బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్‌లో మాట్లాడి మళ్లీ వచ్చి కలుస్తానని చెప్పారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడని, ఆయన తనకు పాత మిత్రుడని, మేము తప్పకుండా కలుసుకుంటామని, ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకుంటామని ఆయన తెలిపారు. అల్లుఅర్జున్ విషయంలో చట్ట ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు.

ప్రతిపక్షాలు వాస్తవాలు తెలుసుకోవాలి : చిత్రసీమ చరిత్ర తెలియని వ్యక్తులు రాజకీయంగా లబ్ధి పొందేందుకు అనేక ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షాలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బాధ్యతగల పదవిలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్

మిగతా 7లో..

## సినీ ఇండస్ట్రీ ఎక్కడికి పోదు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- మద్రాసు కంటే ఎన్నో సౌకర్యాలను తెలంగాణలో కల్పించాం
- తెలంగాణలో సినీ పరిశ్రమకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉంది



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : 'సినీ ఇండస్ట్రీ ఎక్కడికి పోదని, మద్రాసు కంటే ఎన్నో సౌకర్యాలను తెలంగాణలో కల్పించామని రోడ్లు, భవనాల శాఖ, సినిమా ఫొటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రపంచస్థాయి సినిమాలు, హాలీవుడ్ సినిమాలు కూడా షూటింగ్ చేసుకుంటున్నాయన్నారు. తెలంగాణలో సినీ పరిశ్రమకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించి ముందుకు తీసుకెళ్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై ప్రతినిత్యం ఆరా తీస్తున్నారని ఆయన అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను రోడ్లు, భవనాల శాఖ, సినిమా ఫొటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, 'పుష్ప 2' నిర్మాత నవీన్‌లు సోమవారం పరామర్శించారు. అనంతరం పుష్ప 2 నిర్మాతతో కలిసి కోమటిరెడ్డి రూ.50 లక్షల చెక్కును మృతి చెందిన రేవతి భర్త భాస్కర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విషయాన్ని రాజకీయం చేయొద్దని, ఇంతపెద్ద సంఘటన జరగడం తనకు చాలా బాధగా ఉందని మంత్రి తెలిపారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని దేవుడు దయవల్ల అతడు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. రేవతి మృతితో తన కుటుంబంలో ఓ సభ్యురాలు పోయినంతగా బాధపడుతున్నానని ఆయన అన్నారు. ఆ కుటుంబ

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
24-12-2024


## జిల్లా స్థాయి యోగా పోటీలలో మంజులకు గోల్డ్ మెడల్

### రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





జిల్లా స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ 2024 యోగాసన పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన ఎం. మంజుల తన కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించింది. నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జిల్లా యువజన క్రీడల శాఖ నేతృత్వంలో ఇటీవల జిల్లా బాల్ భవన్లో ఈ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 18 నుంచి 25 ఏళ్ళ లోపు సీనియర్ ఉమెన్ కేటగిరిలో ప్రాతినిధ్యం వహించిన మంజుల తనదైన శైలిలో అద్భుతమైన యోగాసనాలను ప్రదర్శించింది. దీంతో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది. జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన మంజుల ఈనెల 31 నుంచి జనవరి 2 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ యోగాసన పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం బాధ్యులు రామచందర్, బాల శేఖర్, సంగీత, రఘు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# శాంతి సమాధానాలకు నిదర్శనమే క్రిస్మస్ పండుగ

### రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యేసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ పండుగ శాంతి సమాధానాలకు ఒక నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. బీమ్గల్ మండలం లోని మెరిడియన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టమస్ అంటే యేసు ప్రభువు ఈ లోకానికి వచ్చిన రోజు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని మత సమరస్యంతో ఉండే విధంగా చేస్తున్నారన్నారు.దానికి కొంత మంది తూట్లు పొడవాలని చూస్తున్నారన్నారు.దేశంలో మత సామరస్యాన్ని ఎవరు విడగొట్టలేరని,దేశం 75 సంవత్సరాలకు పైగా కలిసి వుందన్నారు. ఈ నెల 25 వ తేదీన జరిగే క్రిస్టమస్ వేడుకను ప్రతి క్రిస్టియన్ సోదరుడు ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని ఆర్థికంగా బలపరుస్తూ ఇచ్చిన హామీలను నేర వేరుస్తున్నారని, రేవంత్ రెడ్డికి యేసు ప్రభువు అండగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, పేద కుటుంబాలకు 200 వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో 2014 సంవత్సరానికి ముందు పావుల వడ్డీకే మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణాలు ఇచ్చిందని, 1800 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు అందించే విధంగా యంత్రాంగం ముందుకు వెళ్తుందని తెలిపారు. దీనికి పూర్తిగా వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. అంతేకాకుండా జనవరిలో ఇళ్లులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధంగా ఆలోచనాతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డి ఆర్ డి ఏ అధికారి, బాల్కొండ నియోజకవర్గ చర్చ్ ఫాదర్ లు, వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, కమ్మర్పల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, వేల్పూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, బాల్కొండ వెంకటేష్ గౌడ్, భీంగల్ స్వామి, ముపకల్ ముత్యం రెడ్డి, నాగేంద్ర బాబు, గంగా ప్రసాద్, చరణ్ గౌడ్,అత్మరం,భూమరెడ్డి పాల్గొన్నారు.

## దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు మాజీ ప్రధాని పివి నరసింహారావు

### మాజీ నుడా చైర్మన్ సిహెచ్ ప్రభాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు, తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మాజీ కూడా చైర్మన్ సి. హెచ్. ప్రభాకర్ అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాముల పర్తి వేంకట నరసింహారావు ఒక న్యాయవాది,భారతదేశానికి తొమ్మిదవ ప్రధాన మంత్రిగా 1991 నుంచి 1996 వరకు పనిచేశారని అన్నారు. ఈయన బహుభాషావేత్త, రచయిత, ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు ఒకే ఒక్క తెలుగువాడు అని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి అని కొనియాడారు. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పి.వి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. అంతేకాకుండా మన రైతన్నలందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అంటూ ముగించారు. ఈ కార్యక్రమంలో... మాజీ జడ్పీ చైర్మన్ డి. విఠ్రలావు, నాయకులు కరిపె రాజు, చింతకాయల రాజు, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, అగ్గు సంతోష్, రమేష్, విజయ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలి

### ట్రాఫిక్ నియంత్రణ కోసం కబ్జాలు అక్రమ కట్టడాలను తొలగించాలి

### స్వచ్ఛభారత్ దిశగా క్లీన్ సిటీగా చేసే బాధ్యత అందరూ తీసుకోవాలి

### మున్సిపాల్ అధికారులతో సమీక్షా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ శాఖ కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. నగరంలో అహ్మద్ బజారులో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భారీ వ్యయంతో నిర్మించి నిరూపయోగంగా మారిందని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అన్నారు. నెల రోజుల సమయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని మున్సిపాల్ కమీషనర్ ను ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఫుట్ ఫాత్ కబ్జాలు, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని వాటికీ తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించినట్లు తెలియజేసారు. నగరం స్వచ్ భారత్ దిశగా క్లీన్ సిటీ చేసే బాధ్యత అందరు తీసుకోవాలని నిజామాబాదు కార్పొరేషన్ ను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టాలని అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. కార్పొరేటర్ల పదవి కాలం ముగుస్తుండటంతో కౌన్సిల్ సమావేశాలు త్వరలో నిర్వహించి డివిజన్ వారిగా ఉన్న రోడ్స్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమీషనర్ రాజేందర్, అసిస్టెంట్ కమీషనర్ శంకర్, మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ఆలూరు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి సీఎం పోటీలకు ఆలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ గట్టడి రాజేష్ తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయి సీఎం కప్ లోని కబడ్డీలో కే. సుప్రియ, హ్యాండ్ బాల్ లో ఐ. రాణి ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరేందర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ ను, అదేవిధంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలూరు పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో క్రీడల్లో, చదువులో ముందుండాలని, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కే. సుప్రియ ఈనెల 27వ నుండి 30 వరకు మహబూబ్నగర్ లో జరిగే కబడ్డీ రాష్ట్రస్థాయి పాల్గొంటుందని, అదేవిధంగా రాణి ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు హన్మకొండ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ సీఎం కప్ పోటీలలో పాల్గొంటుందని ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ తెలిపారు.ఈ ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం, వీడీసీ సభ్యులు బార్ల ముత్యం, సుమన్, గంగారెడ్డి విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాజేష్, సుబ్బారెడ్డి, శివ రెడ్డి, రాం ప్రభు, నరేందర్, శ్రీకాంత్, అష్ఫాక్, చిత్ర, సుమలత పాల్గొన్నారు.

## రికార్డు అసిస్టెంట్ రమేష్ సేవలు అద్భుతం..హెడ్మాస్టర్ రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





తమ పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదోన్నపై వెళ్లిన రమేష్ సేవలు అద్భుతమని హెడ్మాస్టర్ రమేష్ పేర్కొన్నారు.ఈ మేరకు ఎడపల్లి మండలంలోని ఏఆర్పీక్యాంప్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది డైట్ కాలేజీకి వెళ్లిన రమేష్ కు పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రమేష్ మాట్లాడుతూ... రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన రమేష్ తన బాధ్యతలను వినయంతో నిర్వహించారన్నారు. అందరితో స్నేహ పూర్వకంగా మెలుగుతూ బాధ్యతయుతంగా విధులు చేపట్టారని కొనియాడారు. రమేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, సాయిలు, సరిత, స్రవంతి, సురేందర్ గౌడ్, రాజేశ్వర్, గంగారాం, జయలక్ష్మి, అబ్బయ్య, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మామునూరు ఏసీపీ తిరుపతి

### ఏనుగుల్లులో పోలీసుల కార్డెన్ అండ్ సర్చ్

పర్వతగిరి,23డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మామునూరు ఏసీపీ తిరుపతి సూచించారు. సోమవారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పర్యవేక్షణలో మామునూరు ఏసిపి తిరుపతి ఆధ్వర్యంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సైబర్ క్రైమ్, గంజాయి, ఇతర నేరాల గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అర్హత పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిదంగా అక్రమంగా మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన మొగుళ్లపల్లి మండల విద్యార్థులు

### క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన మండల అధికారులు

మొగుళ్లపల్లి,23డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:



గ్రామీణ స్థాయిలో క్రీడల్లో నైపుణ్యం దాగి ఉన్న విద్యార్థిని, విద్యార్థులను వెలికి తీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 క్రీడల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గ్రామీణ స్థాయిలో క్రీడల్లో పాల్గొని మండల స్థాయిలో రాణించి, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన తరుణంలో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన మొగుళ్ళపల్లి మండలానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మొగుళ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో మొగుళ్లపల్లి మండల తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, మొగుళ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయపాల్, పీఈడి రాజయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రఫీ లు వారికి స్వీట్లు తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావం పెంపొందించడానికి, మానసికోల్లోసానికి మాత్రమే కాకుండా, శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడల వల్ల పేరు ప్రఖ్యాతులు గడించవచ్చని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఉడుత రోహిత్, అప్పం విద్యాకర్, ఎండీ ఫయాజ్, గజనవేని హర్షిత్, జి.దివ్య, ఎ.శ్రీనిధిలను వారు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు.

## అందంగా ముస్తాబైన ప్రార్థన మందిరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలంలో ప్రార్థన మందిరాలు అందంగా ముస్థాబయ్యాయి. మాక్లూర్ మండల జ్యోతి నగర్, మెట్టు, గద్వాల క్యాంప్, కల్లడి, మాదాపూర్, బోర్గం, మాణిక్ బండార్, తో పాటు పలు గ్రామాలలో చర్చిలన్ని క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని అందంగా తయార య్యాయి. క్రైస్తవ సోదరాసోదరిమనులు. అందరు కలిసి ఆలయ ప్రాంగణంలో, క్రిస్టమస్ చెట్టు ను అందంగా అలంకరించారు, ప్రార్థన మందిరాలకు రంగురంగుల విద్యుత్ దీపాలను అమర్చారు. వారి వారి ఇళ్లలో స్టార్ గుర్తుతో బల్బులు వెలిగించుకున్నారు. రేపు క్రిస్టమస్ పర్వదినాన్ని అందరం కలిసి ఆనందంగా జరుపుకుంటామని, ఈ సందర్భముగా తెలియజేశారు. ప్రతి సంవత్సరం అందరం కలిసిప్రార్తనలు జరిపి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకొని పండుగ జరుపుకొంటామని క్రైస్తవ పెద్దలు తెలియజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
24-12-2024


# కాంగ్రెస్, బీజేపీ భాయ్ భాయ్

- రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ
- ప్రతీకార పాలనకు తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలతో కలిసిన తర్వాతే కేటీఆర్ పై కేసు నమోదు
- ప్రజల దృష్టి మళ్లించడానికే తెరమీదికి అల్లు అర్జున్ వ్యవహారం
- భూభారతితో భూభద్రత ఉండదు
- మీడియాతో చిట్ చాట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. సోమవారం ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్ ను టార్గెట్ చేశారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు. తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు. అదేవిధంగా భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విష ప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా.... తను కేవలం జగిత్యాల కే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని తేల్చి చెప్పారు.

## సీఎం కప్ జిల్లా బేస్ బాల్ విజేతలను అభినందించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ బేస్బాల్ విజేతలను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఈనెల 18 నుంచి 21 వరకు హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్-2024 జిల్లా బేస్ బాల్ టోర్నమెంట్లో జిల్లా మహిళా జట్టు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ ముత్తన్న, జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ పి. నళిని, సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల జిల్లా స్పోర్ట్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా కోచ్ లు మౌనిక, హెచ్ అనికేత్, శ్రీలత, అంజలి పాల్గొన్నారు.

## మంగల్ పహాడ్‌లో వింత ఆకారంలో మేకపిల్ల జననం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామంలో రామరాజులు అనే యువకునికి మేకల మంద ఉంది.ఆదివారం రాత్రి అందులో ఒక మేక ఒకపిల్లకు జన్మనిచ్చింది.అందులో ఒకటి వింత ఆకారంలో జన్మించింది.దీంతో ఆగ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల వారు తరలివచ్చి చూసి ఆమేక పిల్లను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.తల భాగంలో రెండు కండ్లు అవి నుదుటి భాగంలో... ముక్కు వింతగా ఉంది. ఇది జన్యుపరమైన లోపాలతో జన్మించినట్లు పశువైద్యులు తెలిపారు.

## గుండారం విద్యార్థులు అభినందనీయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ఇటీవల ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన విద్యార్థుల కవిత అర్చన పోటీలో బహుమతులు గెలుచుకోవడం భాగస్వామ్యం కావడం అభినందనీయమని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిధర్ ఆధ్వర్యంలో సోమవారం ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిధర్ మాట్లాడుతూ కవితా రచనలు విద్యార్థులు గుండారం పాఠశాల సంప్రదాయాన్ని నిలబెడుతూ బహుమతులు తెలుసుకోవడం జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణించడం ఆనందదాయకమని పోటీలలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ దస్తగిరి నరేంద్ర మూర్తి లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ గుండారం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించిన విషయాలను గుర్తు చేస్తూ ఆ పరంపరను కొనసాగిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థి స్థాయిలో బహుమతులు సాధించిన సందర్భంగా వారిని సత్కరించారు. జిల్లా స్థాయి కవితా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆరోగ్యరాజ్, నవీన కుమారి, శుభ దేశ్ పాండే, ప్రణీత, పుష్పలత, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బుక్ ఫెయిర్ కవి సమ్మేళనానికి ఘనపురం దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

25న హైదరాబాద్ ఎన్టీఆర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ కవి సమ్మేళనానికి నిజామాబాద్ కు చెందిన ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పాల్గొననున్నారు. ఈ మేరకు నిర్వాహకుల నుండి తనకు ఆహ్వానం అందిందని ఘనపురం దేవేందర్ తెలిపారు. ప్రఖ్యాత కవులు, పుస్తక ప్రియుల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఎడపల్లిలో అగ్నిప్రమాదాలపై హెల్త్ సిబ్బందికి అవగాహన..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అగ్నిప్రమాదాలు నివరించుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు,చర్యలపై అగ్నిమాపక శాఖ అధికారులు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు బోధన్ డివిజన్ అగ్నిమాపక అధికారి గంగాధస్ మాట్లాడుతూ... గుడిసెల్లో ఇండ్లలో విద్యుత్, పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలిండర్ వంటి వాటి కారణం వల్ల అగ్ని ప్రమాదాలు జరుగుతాయాని వాటివల్ల జరిగే అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు,అలాగే వాటిని నివారించేందుకు అగ్ని మాపక యంత్రాలను,నీటితో చేపట్టే చర్యలను వైద్య సిబ్బందికి ప్రదర్శన ద్వారా వివరించామన్నారు. సిలిండర్ లీకై మంటలు చెలరేగితే తడి గుడ్డలను లేదా గోనె సంచులు సిలెండర్ పై వేసి నిప్పు అర్పివేయలని సూచించారు.లేదా సిలిండర్ ను బయటకు పట్టుకెళ్లి మంటలను ఆర్పివేయలన్నారు.సిలిండర్ ఎట్టిపరిస్థితి లోను పేలదని స్పష్టం చేశారు.అగ్నిప్రమాదంలో ఎవరైన కాలి గాయాలకు గురైతే, అలాగే నీటిలో పడిన వారిని రక్షించే విధానం వంటి వాటిపై తగిన జాగ్రత్తలు తీసుకోని రక్షణ చర్యలు ఎలా తీసుకోవాలో సూచించారు.వైద్య సిబ్బందిచే స్వయంగా మంటలను ఆర్పే విధానంపై డెమో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి షాహిస్తా పిర్దోస్, సూపర్వైజర్లు రాజేశ్వర్,దేవేందర్,ఆయుర్వేదిక్ డాక్టర్ వెంకటేష్, ఏఎన్ఎంలు, ఫైర్ సిబ్బంది,నర్సయ్య, డ్రైవర్ వారీస్ హైమద్, ఫైర్ మెన్ వంశీకృష్ణ రెడ్డి,తదితరులున్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.. కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 149 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా మేల్కొనాలని తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఇప్పటివరకు సుమారుగా 169 మంది ఉద్యోగులు మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున చిల్లి గవ్వ కూడా ఎక్స్గ్రేషియా చెల్లించలేదని, అంతేకాకుండా తీవ్రమైన పనిభారంతో ఒత్తిడిలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నారని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, మహిళా కార్యదర్శి స్వప్న, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్ సత్యపాల్ గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరిస్తూ

# దళిత సమాజాన్ని బిజెపి నుంచి దూరం చేసే ప్రయత్నం

**భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీ. ఆర్. శివప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల అమిత్ షా మాట్లాడిన మాటలను కొందరు వక్రీకరిస్తూ భారతీయ జనతా పార్టీ నుంచి దళిత సమాజాన్ని దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి. ఆర్. శివప్రసాద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి. ఆర్. శివప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ అమిత్షా మాట్లాడిన మాటలను వక్రీకరించి దళిత సమాజాన్ని భారతీయ జనతా పార్టీకి దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఓడగొట్టిన చరిత్ర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంతక్రియలు ఢిల్లీలో కాకుండా బాంబేలో చేసిన చరిత్ర ముఖ్యంగా కాంగ్రెస్ అధినాయకత్వానికి ఎవరినైనా ఇష్టం లేకపోతే ఇలా అవమానించడం పరిపాటే



అన్నారు. ఈ రాష్ట్రంలో పీవీ నరసింహారావు అంతక్రియలను కూడా దేశ రాజధానిలో కాకుండా హైదరాబాదులో నిర్వహించడం జరిగిందని, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎప్పుడు కూడా దళిత నాయకునిగా కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తిస్తా ఉందని, ఇంతకుముందు జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్ లో కూడా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తదని, ఒక ప్రచారాన్ని నిర్వహించి దళిత ఓట్ బ్యాంక్ ని కులగోట్టాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నింది కానీ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినంక ఎప్పుడూ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేయలేద న్నారు. భారతీయ జనతా పార్టీ దళితుల కు వ్యతిరేకమైతే కింద అనేకమంది దళిత మహిళ లకు లోన్లు ఇచ్చి వారిని కాబోయే పరిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతా ఉన్నాం అన్నారు. అలాగే డిక్కీ పేరు మీద యువతి యువకులకు ఆర్థిక తోడ్పాటు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా అవకాశాన్నిస్తున్నాం అని, అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నడియాడిన ప్రదేశాన్ని పంచ తీర్థాలు పేరుతో క్షేత్రాలుగా నిర్మిస్తాం వున్నామని, అలాగే ఒక ఎస్టీ మహిళను రాష్ట్రపతిగా చేసినటువంటి పార్టీ ఒక ఎస్సీ రామ్నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా చేసిన పార్టీ కొత్తగా మంత్రివర్గంలో పది మందిని ఎస్సీలను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ముఖ్యంగా భారతరత్న ఇచ్చి గౌరవిం వించాలని నినదించిన పార్టీ భారతీయ జనతా పార్టీ ఈ పార్టీ దళితులకు ముఖ్యంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు, రాజ్యాంగానికి వ్యతిరేకమో ఒక్కసారి ఆలోచించాల్సిందిగా దళిత వర్గాలను కోరారు. అలాగే మొన్న జరిగిన మహారాష్ట్ర ఎలక్షన్స్ లో దళితులంతా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని, దీన్ని ఓర్వలేక ఇటువంటి కుట్రలను కుతంత్రాలను కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, సందీప్, కెప్టెన్ రాజు, ముత్యాలు సంజీవ్, బాలకృష్ణ, పవర్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో క్రమశిక్షణతో వ్యవహారించాలి



**బోధన్ ఏసీపీ శ్రీనివాస్..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలకు భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది స్టేషన్లో క్రమశిక్షనతో మెలగాలని, ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్లో బోధన్ డివిజన్ ఏసీపీ పి శ్రీనివాస్ బోధన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు వార్షిక తనిఖీలు నిర్వహించారు. భాగంగా రికార్డ్స్ పరిశీలించి సిబ్బందికి విధులకు సంబంధించి సూచనలు చేశారు.ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు క్రమశిక్షణతో వ్యవహరించాలని, కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ట్రాన్స్ఫార్మర్స్ దొంగతానాల నివరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని,అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చేవారితో అధికారులు,సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని,సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలని తెలిపారు.

## రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి సందేశాన్ని అందించే ఈ క్రిస్మస్ వేడుకను క్రైస్తవులు అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వేడుకల్లో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్. రమణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, టీఎన్జీఓల సంఘం అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, పోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు తరలిరండి..

**రాష్ట్ర ఉపాధ్యాయ పండిత జిల్లా ప్రధాన కార్యదర్శి**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కృతజ్ఞత సభకు తెలుగు, ఉర్దు, హిందీ పండితులు తరలిరావాలని, పండిత జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి రమణాచారి పిలుపునిచ్చారు. సోమవారం చిన్నాపూర్ పాఠశాలలో కృతజ్ఞత సభ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 29,-13-2024 నాడు, నిజామాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్ లో కృతజ్ఞత సభ ఉంటుందని, ఈ సభకు తెలుగు హిందీ, ఉర్దూ పండితులు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవి రమణాచారి తోపాటు, పాఠశాల ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యాయులు సుదర్శన్, రాజు , రామకృష్ణ రెడ్డి, సురేందర్, శారద, మొదలగు వారు ఉన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ చింతకాని యూనిట్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు నల్గొండ కేంద్రంగా డిసెంబర్ నెల 28, 29, 30 తేదీల్లో జరుగనున్నాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూటీఎస్ యుటిఎఫ్ చింతకాని యూనిట్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నేరడ నందు మధ్యాహ్న భోజన సమయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని రాష్ట్ర ఆరవ మహాసభల గోడపత్రిక పోస్టరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు రాయల శ్రీనివాసరావు ,సభ్యులు ఎం.రామ నరసింహారావు ,బి కృష్ణారావు, కేఎల్ నరసింహారావు,ఏ లక్ష్మయ్య ,ఏ నాగమణి , సుందర రామ రాజు , కే చంద్రశేఖర్ రావు , పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి..!

**టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 58మంది జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసిందని,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ కాలని లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58మంది వర్కింగ్ జర్నలిస్ట్ లు ఒకచోట కాలనిగా నివసించడానికి సిద్ధమవుతున్న ఈ.. ప్రాంతాని చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణప్రాంత జర్నలిస్ట్ ల జీవన ప్రమాణాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలియంది కాదని, చక్కగా స్థలం ఉండి, కొన్ని తాత్కాలిక నిర్మాణాలు కూడా జరుపుకున్న ఈ..58మంది జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చినట్లయితే రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కీర్తి పెంచేలా జర్నలిస్ట్ లకు జీవితాంతం గుర్తుంచుకనేలా జిల్లాలోని ప్రజాప్రతి నిధులు,ప్రముఖులందరు ప్రయత్నం చేయాలని కోరారు. త్వరలోనే మన జిల్లా వాసి, మాజీఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ని,రెవిన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి, మహబూబాబాద్ జర్నలిస్ట్ ల కోరికను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

**జర్నలిస్ట్ కాలని విద్యుదీకరణకు నిదులు మంజూరు**

జర్నలిస్ట్ కాలని విద్యుదీకరణ పనులకోసం రూ.9లక్షలు తన నిధుల నుండి మంజూరు చేసిన



ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కు,జర్నలిస్ట్ కాలని అభివృద్ధి పనుల కోసం రూ.5లక్షలు తన నిధుల నుండి కేటాయిస్తానని మాట ఇచ్చిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు కూడా జర్నలిస్ట్ కాలనీలో అంతర్గత అభివృద్ధి పనులకు తమ సహకారం ఉంటుందని మాట ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ..సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ.. కార్యక్రమంలో ఇంటి స్థలాలు అందుకున్న జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం సరైంది కాదు

**తమిళనాడులో జరిగే సౌత్ జోన్ గేమ్స్ కు యూనివర్సిటీ ఖో ఖో జట్టును పంపించాలి**

**పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఈ నెల 27 నుంచి తమిళనాడులో సౌత్ జోన్ ఖో ఖో (పురుషుల) గేమ్స్ ఉన్నాయని వాటికి తెలంగాణ యూనివర్సిటీ నుంచి ఖో ఖో టీం ను పంపించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ లో పిడిఎస్యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రిజిస్టర్ కు వినతిపత్రం అందజేశారు. సాయంత్రం రాజేశ్వర్ మాట్లాడుతూ ఈనెల 27 నుంచి తమిళనాడులో ఖో ఖో పురుషుల సౌత్ జోన్ పోటీలు ఉన్నాయని, ఇప్పటి వరకూ కూడా దానికి సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టలేదని, ఖో ఖో కి అన్నీ యూనివర్సిటీల నుంచి టీంలను పంపిస్తున్నారు కానీ తెలంగాణ యూనివర్సిటీ నుంచి పంపడం లేదని, వివిధ క్రీడాంశాల్లో రాణిస్తున్న క్రీడాకారులు మన యూనివర్సిటీ అధికారులు ఎంకరేజ్ చేయడం లేదని, విద్యార్థులు ఫీజులలో స్పోర్ట్స్ కు ప్రత్యేకంగా చెల్లిస్తున్నారని, వారి డబ్బులను వారికి కూడా కేటాయించడం లేదని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కు పెద్దపీట వేస్తామంటూనే మరొకవైపు యూనివర్సిటీలలో స్పోర్ట్స్ ను పట్టించుకోవడంలేదని, గతంలో చాలా క్రీడ పోటీలకు తీసుక పోలేదని, ఇప్పటికైనా స్పోర్ట్స్ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా సౌత్ జోన్ గేమ్స్ పంపించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, అక్షయ్, నరేష్, నరేష్, సుదీర్, ఖో ఖో క్రీడాకారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఆరట్టు మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల భీముని గుట్ట అయ్యప్ప స్వామి ఆలయం నుంచి అయ్యప్ప ఆరట్టు మహోత్సవం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆరట్టు ఉత్సవాన్ని బోధన్ ఏసిపి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆరట్టు ఊరేగింపు రాకాసిపేట్ పురవీధుల గుండా కొనసాగి పసుపు వాగు వద్దకు చేరుకుంది. అయ్యప్ప ఆరట్టు ఉత్సవంలో అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యం తో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఉత్సవంలో పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో అయ్యప్ప నామ స్మరణతో దీక్షా స్వాములు పరవశించారు. పట్టణ శివారులోని పసుపు వాగును పంపానదిగా భావించి అయ్యప్ప స్వామి విగ్రహానికి చక్రస్నానం చేయించారు.స్వామి వారికి చక్రస్నాన ఘట్టాన్ని అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ నిర్వహించారు. తిరిగి అక్కడ నుండి అయ్యప్ప ఆలయానికి చేరుకొని ఆలయంలో పడిపూజ నిర్వహించారు. దాతల సహకారంతో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గోమాతలను హరిస్తున్న దుండగులను శిక్షించాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం పోలీస్ స్టేషన్ లో దేవుడు గోమాత లను అపహరిస్తున్న దుండగు లను కఠినంగాశిక్షించాలనినసురుల్లాబాద్పిఎస్ లో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వానికి సైతం వాళ్లను కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. దేవుడు గోమాతలను నందులను అపాహరిస్తున్న దొంగలు మహారాష్ట్ర బిలోలి లో దొరికారు. ఆరు గోమాతలను కాలు కట్టేసి చిత్ర హింసలు పెడుతూ తీసుకొని పోతుంటే మహారాష్ట్ర పోలీసు వాళ్లకు చికారు తెలంగాణ మహారాష్ట్ర పోలీసు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ



చేయాలని మనవి చేశారు ఈ కార్యక్రమంలో గోసైనిక్ అంకుష్ పవర్ తో, పాటు గోమాత సైనికులు, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/24/2024 6:52 AM Page 5



## సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

26న ఖమ్మంలో జరుగు సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బస్వాపురం సిపిఐ శాఖ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని, ౖతు భరోసాని రైతులకు అందించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రుణమాఫీ విషయం రైతులకు రుణమాఫీ సంపూర్ణంగా చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, పగిడి పల్లి ఏసు మోహన్ రావు, శ్రీను , కొండలరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

**డెక్కన్ విజన్ పాత్రికేయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సెమీ-క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ లో పండుగ వాతావరణం నెలకొంది. డెక్కన్ విజన్ పాత్రికేయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ సహకారంతో నిర్వహించిన వేడుకల్లో బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, డిఐ నాగి రెడ్డి, పాస్టర్లు రేవ్. జి.కె. ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా రేవ్. జి.కె. ప్రసాద్ మాట్లాడుతూ భూలోకమునకు యేసుక్రీస్తు పుట్టుక, లోక మానవాళి కి కలిగే ఆనందం గూర్చి యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి వివరించారు. యేసుక్రీస్తును జననం గురించి ఆరాధిస్తూ ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. తదుపరి రేవ్. కె. శ్రీనివాస్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, క్రిస్మస్ కేక్‌ను బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు, సీఐ నర్సింహా రాజు, రేవ్. జికె ప్రసాద్, రేవ్. కె. శ్రీనివాస్ తోకలిసి కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. బాలానగర్ పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆనందకరమైన సందర్భాన్ని జరుపుకోవడం, సఖ్యత పండుగ




స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐ. బి. నాగి రెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సుభాష్, సరళ, సరితా రెడ్డి, ఏఎస్ఐలు ఆంజనేయులు, నర్సింహులు, ఇతర సిబ్బంది ఎలిమ్ ఏం.బి. చర్చ్ యూత్ పరంజ్యోతి, పృథ్వీ రాజ్, అనుదీప్, సందీప్, రాహుల్, జోయెల్, బన్నీ సెమీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటు

**ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్. ఐనాల పరశురాములు**





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

పొదుపు సంఘాలతోనే ఆర్థిక వెసులుబాటుకలిగి అభివృద్ధి చెందుతారని ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు అన్నారు.సోమవారం మరిపెడ మున్సి పాలిటీ లోని లోక్యతండ,మండలంలోని పురుషోతామాయగూడెం గ్రామాల్లో ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భగా ఐనాల పరశు రాములు మాట్లాడుతూ మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేసే వారు వయసు, కుల, లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు సంఘాలుగా ఏర్పడి పొదుపు చేసుకొని ప్రస్తుత పరిస్థితులకు అనగుణంగా ఆర్థిక వెసులు బాటు కల్పించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బాణోత్ సరిత, పురుషోత్తమాయగూడెం గ్రామ కో ఆర్డినేటర్ దాట్ల రమ, పొదుపు సంఘాల సభ్యులు ఎల్లయ్య, పానుగోత్ దేవి, యాకమ్మ, మంగమ్మ తదితరులున్నారు.

## ఎస్.ఎస్ డైమండ్ కేఫ్ బేకరీని ప్రారంబించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి:

కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో ఎస్.ఎస్ డైమండ్ కేఫ్ బేకరీ ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు సరసమైన ధరలకు స్వచ్ఛమైన, నాణ్యమైన, రుచితో కూడిన తిను బండరాలను అందించాలని, ఎమ్మెల్యే కృష్ణా రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేకరీ నిర్వాహకులు మీర్జా షరీఫ్ బేగ్ ను అభినందించి, వ్యాపారం లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ డి బేకరీ తో పాటు ఎస్ ఎస్ డి పాన్ షాప్ ను కూడా నిర్వహిస్తున్నామని యజమాని మీర్జా షరీఫ్ బేగ్ తెలియజేసారు..ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు అంబటి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## బాన్సువాడలో పలుకుటుంబాలను పరామర్శ

**పోచారం శ్రీనివాస్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో పలువురుని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ హకీమ్ అమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి హకీమ్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కోర్ట్ గల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి శ్రీకాంత్ తండ్రి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు వారి ఇంటికి వెళ్లి శ్రీకాంత్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బాన్సువాడ పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు పోచారం వెంట ఉన్నారు.



## కూకట్ పల్లి ఆర్టీసీ డిపోలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు..

**ఉద్యోగులకు క్టిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన డిపో మేనేజర్ డి హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




టీజేఎస్ ఆర్టీసీ కూకట్పల్లి డిపోలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం డిపోలో ఉద్యగులు అందరూ కలసి ప్రార్ధన లు చేసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఏం ఏఫ్ రాజేశ్వరి, టి ఐ టు సావిత్రి, ఎడిసి సుందర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## తంగడపల్లి ప్రాథమిక పాఠశాలలో టై, బెల్ట్స్ పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్పల్లి

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సోమవారం ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గొల్లగూడెం లావణ్య రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉత్సాహం పంచారు. పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రయ్య, మల్లేశం, బాల్ లింగం, శ్రీకాంత్, ప్రత్యూష తదితరులు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, మజీద్ తదితరులు హాజరయ్యారు.

## ఆశ వర్కర్స్ కీ కనీస వేతనం రూ.18000 ఇవ్వాలి

**అసెంబ్లీ లో చర్చించాలని వాల్ పోస్టర్ విడుదల..**

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం లో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్స్ ల సమస్యలు పరిష్కరించాలని నడుస్తున్న బస్ జాతా పోస్టర్ లను విడుదల చేసిన ఆశ వర్కర్స్ ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలులు అనిత, సబియా లు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ కీ కనీస వేతనాలు18000రూపాయిలు ఇవ్వాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆశ వర్కర్స్ కీ రూ.26000ఇస్తాం అని హామీ ఇచ్చారు. హామీని పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నీ డిమాండ్ చేసారు. అసెంబ్లీ సమావేశాలలో ఆశ వర్కర్స్ లను సమస్యలకు జీతాల పెంపు కోసం కనీసంరూ.18000 ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ని హెచ్చరించారు. ఆశ వర్కర్స్ బస్ జాతను జయప్రదం చెయ్యాలని ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డు వేతనం రూ.18000 గా నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఈయస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహిస్తున్నామని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ గా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని అన్నారు అదేవిధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కీ బడ్జెట్ కేటాయించాలి అని అన్నారు. ఆశ వర్కర్స్ ల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కరోనా లాంటి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడిన ఆశా వర్కర్లకు కనీస వేతన 18 ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 31 న చలో ఇంద్ర పార్క్ బస్ జాతా ముగింపు సభ ను జయప్రదం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, మంజుల, లలిత,సోమలతల, మారుత, అఫ్రీన్,రుక్మిణి, లక్ష్మీ, రేణుక, భాగ్యలక్ష్మి, రావళి, దీప్తి, నజీమా, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం

**పాల్గొన్న తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణ..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జ్యోతిరావు పూలే ప్రగతి భవన్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక శాఖ మంత్రి) భట్టి విక్రమార్క, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్న ఇండియన్అసోసియేషన్ రైతు సమాఖ్య సిఫా సభ్యుడు విజయలక్ష్మి ధన్వశ్రీరైస్ఇండస్ట్రీస్ చైర్మన్, తిమ్మాపూర్మాజీసర్పంచ్ కమ్మ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు శ్రద్ధాంజలి ఘటించిన

**ఎండి రహీమ్ షరీఫ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్





మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన ఘాట్లో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు.

# బాన్సువాడలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నీ అయ్యప్ప స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప ఆలయం నుండి ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆరట్టు శోభాయాత్ర బాన్సువాడ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అయ్యప్ప మాల ధరించిన స్వాములు గులాలు జల్లుకుంటూ, అయ్యప్ప స్వామి భక్తి పాటల నడుమ నృత్యాలు చేస్తూ, ఆనందభరిత వాతావరణంలో అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం కొనసాగింది. కల్కి చెరువు కట్టకు చేరుకొని ఆరట్టు ఉత్సవం ముగిసింది. అక్కడ అయ్యప్ప స్వామికి చక్రస్నానం చేయించి, తిరిగి అయ్యప్ప ఆలయానికి తీసుకురావడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బాన్సువాడ పట్టణంలో అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి నామస్మరణతో, అయ్యప్ప స్వామి పాటలతో పట్టణంలోని ప్రధాన వీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో సువర్ణభూమి శబరిమలై ఆరోగ్య మహా పాదయాత్ర గురుస్వామి గురువే కుమార్, వ్యవస్థాపక పెద్ద గురుస్వామి బెజుగం శంకర్ గుప్తా, తోపాటు గురుస్వాము లు ర్యాలీ విట్టల్ రెడ్డి, పిన్నూరి మల్లికార్జునరావు, తాటి ప్రశాంత్ గుప్తా, ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, తోపాటు అయ్యప్ప మాల ధరించిన స్వాములు, అమ్మ స్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులున్నారు.

TIMES OF VARTHA (24-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/24/2024 6:52 AM Page 6



# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి

- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర
- ట్రపసా, శ్రీ ఆద్య అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ..
- మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలి... సుధీర్ సంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




చెడు వ్యసనాల వైపు పరుగులు తీయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అపర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం గాజులరామారంలోని ఎస్‌జి కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారంకాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమైె హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హీరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మిడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదని, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహాకులను అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు...

## సీఎం కప్ బేస్బాల్ ఛాంపియన్లను సన్మానించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సీఎం కప్ 2024 బేస్ బాల్ ఛాంపియన్షిప్ ను నిజామాబాద్ జిల్లా మహిళా జట్టు కైవసం చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జట్టు సభ్యులను సన్మానించారు. జిల్లా మహిళల బేస్ బాల్ జట్టు విజయం సాధించిన సందర్భంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టును ఘనంగా సన్మానించారు. సీఎం కప్ నిజామాబాద్ జిల్లాకు మొదటి ఆరంభ విజయంగా రావడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జట్టు బేస్ బాల్ సీఎం కప్ - 2024 ఛాంపియన్ గా నిలిచిన సందర్భంగా డివైస్ఓ ముత్తెన్న, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అమ్మాజీ నరేష్, టిపిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ టి. నళిని, జిల్లా సోషల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, పిఈటి స్వప్న, సాఫ్ట్ బాల్, బేస్బాల్ సంయుక్త కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

## వారాల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ




తెలంగాణ వారాల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లోని చంపాపేట్ బాలాజీ నగర్ లోని కొరిగింజ శ్రీ రాములు భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొరిగింజ శ్రీ రాములు, విశిష్ఠ అథితిగా వరంగల్ జిల్లా పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి లు,ముఖ్య అతిథిగా గాజుల కృష్ణ ,అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు హాజరైనారు. సభనుద్దేసించి మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సంఘానికి సంఘ భవనం అవసరం. సంఘాభివృద్ధికై నావంతు సహకారం ఎల్లవేళలా అందించడానికి సిద్ధంగా ఉన్నానని, రాష్ట్ర నాయకత్వం కృషి అభినందనీయం అని అన్నారు,అనంతరంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు మాట్లాడుతూ వారాల కులానికి ఓ బి సి లో చేర్పించడానికి రాష్ట్ర సంఘం విశేషంగా కృషి చేస్తుందని, త్వరలో ఓ బి సి లో మనకులంపేరుచేర్చబడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన కార్యక్రమంలో ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్ కు సహకరించి,తమ తమ కుటుంబ సమాచారాన్ని స వివరంగా అందచేయడం అత్యవసరం అంటూ ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేయాలని కోరారు. గాజుల చంద్రశేఖర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా క్యాలెండర్ అన్ని జిల్లాలకుపంపిణీచేస్తున్నాము,జనవరి ఒకటి నాటికి రాష్ట్రంలోని అన్నికుటుంబాలకు అందచేయాలని కోరారు. బండి భాస్కర్,ముక్తి కృష్ణ తదితరులు యువజన సమ్మేళనం నిర్వహించాలని కోరారు. కొరిగింజ శ్రీ రాములు యం యల్ ఏ పరకాల మొలుగూరి బిక్షపతి లు క్యాలండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల కృష్ణ,భౌరిశెట్టి వెంకన్న గుంటిప్రసాద్,నర్సింహారాములు,వెంకటేశ్వర్లు,బాలేష, సుభాష్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## నెల్లూరి రాందాస్ చికిత్స కొరకు రూ.50 వేల విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ కి చెందిన నెల్లూరి రాందాస్ అనే యువకుడు అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరడం జరిగింది. అతని ట్రీట్మెంట్ కోసం కొంత డబ్బును చందన్న ఆధ్వర్యంలో అందరి యువకుల వద్ద విరాళాలు రూ.50,000లు సేకరించి సోమవారం రాందాస్ ఉన్న హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఆయనకి అందించడం జరిగింది. యువకుల సహాయనిరతికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## నూతనంగా ఏర్పాటు చేస్తున్న డివైడర్ పనులను ప్రజలకు అనుకూలంగా ఏర్పాటు చేయాలి

పి ఏ సి చైర్మన్ అరేకపూడి గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డివైడర్ పనులను ప్రజలకు అనుగుణంగా, నివసించే, వ్యాపారస్థులకు అనుగుణంగా ఏర్పాటు చేయాలనీ శ్యాసన సభ్యులు పి ఏ సి అరేకపూడి గాంధీ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న డివైడర్ పనుల నిమిత్తం పరిసర ప్రాంతాల నివాసితులు, వ్యాపారస్థులు కలసి వెళ్లి ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే స్థానికులకు, పరిసర ప్రాంతాల వారికి అనుగుణంగా అధికారులతో మాట్లాడి పరిస్కార మార్గం చూపుతానని అన్నారు. కొంతమంది అక్కడ రాజకీయం చేస్తూ ఎంతో మంది వ్యాపారస్థులకు అన్యాయం జరిగేలా చూస్తున్నారని, అందరికి న్యాయం జరిగేలా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి సుధాకర్, వై టు కే మాధవ్, సిహేచ్ వి రామారావు, రవి, తదితరులు పాల్గొన్నారు..

## అసదుద్దీన్ ఒవైసీకి బరేలీ కోర్టు నోటీసులు

హైదరాబాద్ : యూపీలోని బరేలీ కోర్టు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి నోటీసులు జారీ చేసింది. లోక్‌సభలో ఎంపీగా ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయన జై పాలస్తీనా అని నినదించడాన్ని తప్పుబడుతూ న్యాయవాది వీరేంద్ర గుప్తా కోర్టును ఆశ్రయించారు. చట్టసభలో జై పాలస్తీనా అని నినదించి రాజ్యాంగ, న్యాయ సూత్రాలను ఒవైసీ ఉల్లంఘించారని పిటిషనర్ ఆరోపించారు. ఈ కేసులో జనవరి 7న తమ ముందు హాజరుకావాలని ఒవైసీని కోర్టు ఆదేశించింది.

## భారత రత్న మాజీ ప్రధాని పి.వి. నరసింహారావుకి ఘన నివాళులు

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి పి.వి. సేవలు చిరస్మరణీయం -సత్యం శ్రీరంగం.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారత రత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు, రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నర్సింహా రావు 20 వ వర్ధంతి సందర్బంగా నెక్లస్ రోడ్ లోని పి.వి. జ్ఞాన భూమి వద్ద ఘనంగా నివాళులు అర్పించి, మీడియా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , పి.వి. ప్రభాకర్ రావు, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు పి.వీ నరసింహారావు, తెలంగాణ పల్లె నుంచి దేశ ప్రధానిగా అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయమని, దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక్క తెలుగువానిగా పీ.వీ నరసింహారావు సేవలందించడం మనందరికీ గర్వకారణమని, ఆయన రక్షణ, విదేశాంగ, హెూంశాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, బహు బాషా వేత్తగా, రచయితగా, న్యాయ శాస్త్ర కోవిదులు, అపర చాణక్యుడిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకొని, భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా పేరొందిన మేధావి అని, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి చట్టాన్ని, భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ దేనని, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా గురుకుల పాఠశాలలు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించి, విద్య వ్యవస్థ పటిష్ట పరిచి ఇంత ఉన్నత స్థాయికి రావడానికి ప్రధాన కారణం ఆయనేనని, పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ఆలోచన విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు ఉపయోగపడుతాయన్నారు..

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ సిగ్నేచర్ ప్రాజెక్ట్ ఆల్ ఇన్ వన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వద్దే కొత్తపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెలిదే సురేష్ కుమార్ - సంధ్యారాణి ఆర్థిక సహకారంతో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఎఫ్.డబ్ల్యు సి డాక్టర్ వేలూరి శారద ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్,ఎగ్జామ్ మెటీరియల్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేలూరి శారద మాట్లాడుతూ అవసరార్థులకు, అన్నార్తులకు సేవ చేయడం అభినందనీయమని,విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెటీరియల్ అందించిన వెలిదే సురేష్ కుమార్- సంధ్యా రాణి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. దాత వెలిదే సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేషవల్లి, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఇల్లందుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

తిరుమలగిరి ఎస్సై సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్సై సురేష్ గారు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్సై సురేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం లికార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తె లిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ దామెర శ్రీనివాస్, మరి పోలీస్ సిబ్బంది, కళాబృందం సిబ్బంది గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (24-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/24/2024 6:52 AM Page 7



## జిల్లా స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన ఇల్లంద విద్యార్థులు

వర్దన్నపేట,23డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలలో ఇల్లంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ నెల 17 నుండి 21వరకు జరిగిన జిల్లాస్థాయి క్రీడా పోటీలలో భాగంగా వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన విద్యార్థులు ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్, కరాటే, ఫుట్ బాల్, ఉర్ఘూ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మునుకుంట్ల సాత్విక్ ఫుట్ బాల్, వుర్ఘు లో రాష్ట్ర స్థాయి, భూక్యా పరమేశ్వర్ కరాటేలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి యోగా పోటీలలో కడమంచి రాధిక బంగారు పతకం సాధించింది. ఇల్లందలో జరిగిన మండల స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో గెలుపొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయ, వ్యాయామ ఉపాధ్యాయిని డి.భవాని, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. అదేవిదంగా ఆదివారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవంను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్

వర్దన్నపేట,23డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:





ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం మండలంలోని నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, వర్ధన్నపేట1 ఉప కేంద్రాలను డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ జాతీయ కార్యక్రమాలను 100 శాతం సక్సెస్ చేయాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డాక్టర్లు, స్టాఫ్ అందరూ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు. చలికాలంలో వేడి ఆహారం తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు స్వెటర్ కానీ ఉలన్ దుస్తువులు ధరించి వెళ్లాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌమ్య, సురేష్, కమల్, మౌనిక, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞాన ప్రదర్శనకు ఎన్నికైన విద్యార్థులకు బహుమతుల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త –జాజిరెడ్డిగూడెం



సూర్యాపేట జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 – జిల్లా పరిషత్ జాజిరెడ్డిగూడెం నుండి జిల్లా మొదటి బహుమతి పొంది, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకి ఎన్నిక కాబడి,జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి పాల్గొన్న విద్యార్థుల అందరికి పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేసి, హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడం కోసం 3000 వేల రూపాయలు పోలేబోయిన యాగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు అందజేశారు.జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థి,విద్యార్థులు బి. అంజలి,ఎం దేవి శ్రీ,ఆర్ మహాలక్ష్మి,ఏ రేణుక,ఇ చందన, జి అభిషేక్, ఎం గౌతమ్,వి చందులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలేబోయిన కిరణ్, మధుకర్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయలు ఆర్ సైదులు, ఉపాధ్యాయలు జె పురుషోత్తం, ఎస్ మల్లిక, ఎన్ వెంకటేశ్వర్లు, ఇ.రజిని,జి జ్ఞానేశ్వరి,ఎల్ సైదులు,గ్రామస్తులు గట్టిగొర్ల లింగమల్లు,పులిచర్ల రమేష్, నర్సింగ హరీష్, పోలేబోయిన వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది : కోమటిరెడ్డి




సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని, కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈరోజు శ్రీతేజ్‌ను మంత్రి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సంధ్య థియేటర్ ఘటనపై రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు.సినిమా పరిశ్రమకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అల్లు అర్జున్ ఇంటిపై నిన్న విద్యార్థి జేఏసీ నేతలు చేసిన దాడిని మంత్రి ఖండించారు. అల్లు అర్జున్ ఇంటిపై జేఏసీ నేతల దాడి సరికాదన్నారు. ఇళ్ల మీద దాడులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏడాదిన్నరలో పది లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)..



సౌభ్రాతృత్వంతో మెలగాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని.. కానీ సమాజంలో హింస, అనైతికతల వ్యాప్తికి జరుగుతున్న ప్రయత్నాలు తనను బాధిస్తున్నాయని తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ పవిత్ర రోమన్ కేథలిక్ చర్చి కార్డినల్‌గా కేరళకు చెందిన జార్జ్ కూవకడ్‌కు పదోన్నతి కల్పించడం గర్వంగా ఉందన్నారు. (వాటికన్‌లో మాన్‌సైనర్ హోదాలో ఉన్న కూవకడ్ సహా 21 మందికి పోప్ అక్టోబరు 6న కార్డినల్స్‌గా నియమించారు. టర్కీలోని టైట్యులార్ ఆర్చ్‌బిషప్ ఆఫ్ నిసిబిస్‌గా ఆయన్ను ప్రకటించారు). వేడుకల సందర్భంగా చర్చి ముఖ్య అధికారులు, కార్డినల్స్, బిషప్స్‌తో మోదీ ముచ్చటించారు.

## సినీ ఇండస్ట్రీ ఎక్కడికి పోదు

(మొదటి పేజీ తరువాయి)..

పరిస్థితి చూసి చాలా బాధగా అనిపిస్తుందని మంత్రి తెలిపారు. ఎవరిపైనా దాడులు చేస్తే చట్టం ఊరుకోదని కఠిన చర్యలు తప్పవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తున్నానని మంత్రి తెలిపారు. సినీ హీరోల, నిర్మాతల ఇళ్లపై దాడి చేయడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలను పోలీసు శాఖ చూసుకుంటుందని ఆయన అన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి, కెటిఆర్‌లు ఈ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. రేవతి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చలేమని ఆయన తెలిపారు.

## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)..

లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సినిమా ఇండస్ట్రీకి కాంగ్రెస్‌కు ఉన్న అనుబంధం గురించి బిఆర్ఎస్, బిజెపిలకు ఎలాతెలుసా అని ఆయన ప్రశ్నించారు. మద్రాస్‌లో ఉన్న సినిమా ఇండస్ట్రీని హైదరాబాద్‌కు రప్పించిందే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. ఇవేవి తెలియకుండా జరిగిన సంఘటన ద్వారా రాజకీయంగా లబ్ధి పొందేందుకు ఆయా పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. సినిమా ఇండస్ట్రీని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రోత్సహించిందో ప్రజలకు, సినిమా ప్రేక్షకులకు తెలుసన్నారు. పుష్ప-2 సినిమాకు కూడా ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. రాజకీయాలు మాట్లాడుతున్న వారి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ఎవరికి వారు ఇష్టానుసారం వాడుకుంటున్నారని ఆయన అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ఎవరూ రాజకీయం చేయొద్దని సూచించారు. ఇప్పుడు కొత్తగా ఆంధ్ర, పాత ఆంధ్ర పార్టీలు తయారయ్యాయని పిసిసి అధ్యక్షుడు ఎద్దేవా చేశారు.

## మాజీ ప్రధాని పీవీకి సీఎం ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ భూ సంస్కరణలు దేశచరిత్రలో ఒక విప్లవాత్మక చర్య అని అభివర్ణించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడేలా చేసిన ఘనత పీవీదేనని తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ పాలన నేటికి ఆదర్శమన్నారు. పీవీ తెలంగాణలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు.

## చీకట్లో మగ్గిపోతున్న తరుణంలో ఇలాంటి సొసైటీలు ఆదరిస్తున్నాయి

- ఇలాంటి వారికి సేవ చేస్తే భగవంతునికి చేసినట్టే
- తప్పిదాలతో దివ్యాంగులుగా జన్మించరు.. అది దేవుని ప్రణాళిక మాత్రమే
- కన్న పిల్లలే వినని నేటి రోజుల్లో మతమార్పిడి విషయంలో ఎవరు వింటారు..?
- మతసామరస్యానికి మించిన సందేశం మరొకటి లేదు
- స్నేహ సొసైటీ క్రిస్మస్ వేడుకల్లో ప్రెస్ బీటర్ ఇంచార్జ్ రెవరెండ్ జార్జ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ఆయా కారణాలవల్ల సమాజం ఇంకా చీకట్లో మగ్గిపోతున్న ఈ తరుణంలో స్నేహ సొసైటీ వంటి ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు వారిని ఇంకా ఆదరించి అక్కున చేర్చుకుంటున్నాయని నిజామాబాద్ సీఎస్ఐ చర్చ్ ప్రెస్ బీటర్ ఇన్చార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో నేటికీ సొసైటీలుగా ఏర్పడి వృద్ధులకు, అనాధలకు, వితంతువులకు, వికలాంగులకు అన్నీ తామై ఉండడంతో వారు ఇంకా ఆదరింపబడుతున్నారని తెలిపారు. ఇలాంటి ఆదరణ పొందుతున్న వారికి భవిష్యత్తులో గుర్తింపును సైతం ఇస్తున్నారన్నారు. అలాంటి దివ్యాంగుల కోసం సేవలందించే వారి సేవలు అమితమైనవన్నారు. అయితే దివ్యాంగులు ఉన్న కుటుంబంలో చాలా సంకటమైన పరిస్థితులు నెలకొనే సందర్భాలు ఉంటాయి అన్నారు. వారి జన్మ నుంచి పెంచి పోషించే విషయంలో ఎన్నో సమస్యలు, అవమానాలు, అపనిందలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల ఓర్పు సహనానికి ఆయన ప్రశంసించారు. ఎన్నో విధాలుగా వారి హృదయాలను గాయపరిచిన సందర్భాలు లేకపోలేదు అన్నారు. దీని కారణంగా కొన్ని కుటుంబాలు విచ్ఛిన్నమైన సందర్భాలు సైతం ఉన్నాయన్నారు. అయినప్పటికీ అటువంటి పరిస్థితులను ఎదుర్కొంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న తల్లిదండ్రులను ఆయన చేతులెత్తి నమస్కరించారు. అలాంటి దివ్యాంగులకు సేవ చేయడం అంటే పరోక్షంగా భగవంతునికి సేవ చేసినట్టేనని గుర్తు చేశారు. అందుకే మానవసేవయే మాధవసేవ అనే నానుడిని గుర్తు చేసి వివరించారు. ఈ నేపథ్యంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులను తమ సొంత పిల్లలుగా ఎంతో ఓర్పు సహనంతో పెంచి పోషించడం పట్ల ఆయన వారిని, ఆ యాజమాన్యాన్ని హృదయ పూర్వకంగా అభినందించారు. ఇదిలా ఉండగా ఇలాంటి జన్మ పొందిన వారు ఎంతోమంది పలు విధాలుగా విమర్శలు ఉంటాయని, చేసిన తప్పిదాలతో దివ్యాంగులుగా జన్మిస్తారని అనుకోవడం పొరపాటు అని తెలిపారు. వాస్తవంగా సృష్టి లోని పలు అంశాలలో అలాంటి జన్మ కేవలం దేవుని ప్రణాళిక వల్లనే జరుగుతుందని ఉపమానం ద్వారా వివరించారు. ఈ విషయం సమాజానికి అర్థం కావాలని అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇప్పటికైనా ఇలాంటి విలువలను బ్రతికించడం కోసం సమాజంలో ఒక సాధన కోసం వారు జన్మించి ఉంటారని భావించాలని బోధించారు. దైవ సృష్టిలో అన్ని బలమైనవి ఉండవు, అన్ని బలహీనమైనవి ఉ



ండవని అందుకు ఉదాహరణగా తెలిపారు. భగవంతుని సృష్టిలో బలానికి బలహీనతకు బహుళత్వానికి స్థానం ఉందన్నారు. ఇకపోతే నేటి రోజుల్లో క్రైస్తవత్వం పై ఒక అపోహ మత మార్పిడి ప్రచారం చాలా దురదృష్టకరం అన్నారు. ఇందుకు ఉదాహరణగా మన కన్న బిడ్డలే మన మాట వినని నేటి రోజుల్లో మతాన్ని మారమంటే ఎవరు మారతారని సందేహం వ్యక్తం చేశారు. ఇలాంటి రోజులు మనం ఎదురుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ విషయానికొస్తే ప్రజాస్వామ్య దేశంలో మనకు నచ్చిన విధంగా ఉండే హక్కు అర్హత ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. తన పేదరిక కుటుంబం నుంచి వచ్చిన ఆయన ప్రస్తుతం దైవ సేవలో కొనసాగేందుకు అంతకుముందు చదివిన చదువుల కోసం తన తల్లి బంగారాన్ని తాకట్టు పెట్టి, గేదెలను అమ్మి చదివించిన సందర్భాలు ఉన్నాయని తన మనోగతాన్ని గుర్తు చేశారు. యేసు క్రీస్తు జన్మ విశిష్టతలో ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు ఉదాహరణలు వివరించారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగ విశిష్టతను వివరించారు. మతసామరస్యానికి మించిన సందేహం ఇంకొకటి లేదని తెలిపారు. మనం సమాజంలో గౌరవంగా జీవించడంతోపాటు అందరిని గౌరవంగా జీవించే విధంగా చూడాలన్నారు. మన ప్రవర్తన, మంచి చెడులు, మనం చేసే సేవలు అనేవి స్వర్గ నరకాలను నిర్ణయిస్తాయని ఉద్బోధించారు. మనకు కలిగిన దాంట్లో ఇతరులకు ఇవ్వడం అనేది చాలా అవసరమని, మనకు కలిగినప్పటికీ ఇతరులకు ఇవ్వకపోవడమే నేరం పాపంగా పరిగణిస్తారన్నారు. ఈ నేపథ్యంలో స్నేహ సొసైటీ తనకు మించిన సేవలను ఇలాంటి దివ్యాంగులకు అందించడం గొప్ప విషయం స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అని, ఇలాంటివారు దేవునికి ఎంతో ఇష్టమైన వారుగా ఉంటారన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థుల ప్రదర్శనలను ఆయన ఆసక్తిగా వీక్షించి ప్రశంసించారు. అదేవిధంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, దివ్యాంగ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

